

పారిశుధ్య పనుల పర్యవేక్షణ

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ :నెల్లూరు నగర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజా జీవనానికి ఇబ్బంది తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ అన్ని డివిజన్లలో కమిషనర్ వై.ఓ నందన్ పర్యటించారు.ముత్తుకూరు రోడ్డు సర్వేపల్లి కాలువ ప్రాంతంలో పారిశుధ్య నిర్వహణ పనులను కమిషనర్ పర్యవేక్షించారు.వర్షపు నీరు రోడ్లపై చేరి వాహనాల రాకపోకలకు అడ్డంకులు ఏర్పడకుండా, ఎప్పటికప్పుడు డ్రైను కాలువల ద్వారా వరద నీరు ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు.

వాయు 'గండం'..!

బంగాళఖాతంలో ఎర్పడ్డ అల్పపీడనం దక్షణ కోస్తా ఉత్తర తమిళనాడు కేంద్రంగా వాయుగుండంగా కేంద్రీకృ తమైనట్లు విశాఖపట్నంలోని వాతావరణ కేంద్రం తెలియ జేసింది. ఈ కారణంగా రెండు రోజుల నుంచి జిల్లా వ్యాపితంగా ఎడతెరపలేకుండా వర్షాలు కురుస్తు న్నాయి.. నేటి నుంచి 25 వరకు భారీ నుంచి అతిభారీవర్షాలు పడే అవకాశం ఉంది. .. కారణంగా రెండు రోజులుగా ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. . సోమశిల ప్రాజెక్టులోకి 24 వేల క్యూసెక్కులు నీరు వస్తుండగా, 33 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు.. కలెక్టర్ హిమాన్షుశు క్లానిరంతరం పర్య వేక్షిస్తున్నారు. అధికారులను అప్రమత్తం చేస్తున్నారు.. భారీ వర్షాల నేపథ్యంలో నేడు విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు.. కలెక్టర్ మనుబోలు ప్రాంతంలో పర్యటించారు. బుధవారం జిల్లా వ్యాపితంగా 67.1 మిమి వర్షపాతం నమోదైంది.

- బంగాళఖాతంలో కేంద్రీకృతం
- భారీ నుంచి అతి భారీ వర్షాలు
- నేడు విద్యా సంస్థలకు సెలవు
- 3వేల ఎకరాల్లో వరిపంట నష్టం
- సోమశిల నుంచి 33 వేల క్యూసెక్కులు విడుదల
- కలెక్టర్ నిరంతర పర్యవేక్షణ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

బంగాళఖాతంలో ఉన్న అల్పపీడనం వాయుగుండంగా మారింది. నెల్లూరు - చెన్నయ్ మధ్య కేంద్రీకృతమైనట్లు విశాఖవాతావరణ శాఖ తెలియజేసింది. మంగళవారం రాత్రి నుంచి జిల్లా వ్యాపితంగా ఎడతెరపలేకుండా వర్షాలు కురుస్తు న్నాయి.. విడతలవారీగా ఆత్మకూరులో 145 మిమి. దుత్తలూరులో 117 , కందుకూరులో 108, అనంతసాగరంలో 103 మిమి వర్షపాతం నమో దైంది. బుధవారం ఉదయం 8.30 నుంచి సాయ ంత్రం 5 గంటల వరకు 31.2 మిమి నమోదైంది. తుపాన్ నేపథ్యంలో కలెక్టర్ హిమాన్షుశుక్లా అధికారులను అప్రమత్తం చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా , ప్రాణ, పశు, నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆర్‌డిఒ, తహశీల్దారులు, మున్సిపల్, ఆరోగ్య, విద్యుత్, ఇరిగేషన్, పిఆర్, విపత్తుల నిర్వాహణ అధికారులు 24 గంటలు అప్రమత్తంగా, అందుబాటులో ఉండాలని ఆదేశించారు. చెరువులు, కాలువ, ప్రాజెక్టు వద్ద సిబ్బందిని ఉంచి నిరంతరం పర్యవేక్షించాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. వారికి అవసరమైన సరుకులు, మంచినీరు అందుబాటులో ఉంచుకుంటున్నారు. మత్స్యకారులు వేటకు వెళ్ల వద్దని కోరారు. పెద్ద పడవులు కృష్ణపట్నం పోర్టు, జువ్వలదిన్నె వద్ద నిలుపుకోవాలని మత్స్యశాఖ అధికారులు తెలిపారు.

పూరిగుడెసెలు, పాత మిద్దెలు, మట్టి ఇళ్లలో ఉండేవారు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కోరారు.. సోమశిల ప్రాజెక్టు పరివాహక ప్రాంతాల్లో రెవెన్యూ, పోలీసు అధికారులు గట్టి నిఘా ఏర్పాటు చేయాలన్నారు. సోమశిల ప్రాజెక్టులోకి బుధవారం సాయంత్రానికి 24 క్యూసెక్కులు నీరు వస్తుండగా, 33 వేల క్యూసెక్కుల నీరు కిందకు విడుదల చేస్తున్నారు. ఏయే ప్రాంతాల్లో పంట పొలాలు ఎంతమేర నీటమునిగాయో క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదికలు అందించాలని సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవసాయ అధికారులు సర్వే నిర్వహించారు. ఇటీవల వరికోతలు ముగియడంతో రైతులు తీవ్ర నష్టం నుంచి బయటపడ్డారు. అధికారిక లెక్కల ప్రకారం 2500 నుంచి 3000 ఎకరాల్లో వరి పంట నష్టం జరిగినట్లు తెలిపారు. ఇందులో అనంతసాగం, చేజర్లలో ఎక్కువ పంట ఉన్నట్లు తెలిసింది. భారీ వర్షాల నేపథ్యం లో నేడు కూడా అన్ని ప్రభుత్వ, ప్రయివేట్, ఎయిడెడ్ పాఠశాలలు, అంగన్వాడీ పాఠ శాలలకు, కళా శాలలకు కలెక్టర్ సెలవు ప్రకటించారు.ఈ ఉత్త ర్వులను అన్ని రకాల పాఠశాలల యాజమా న్యాలు విధిగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో కంట్రోలు రూం . 0861 2331261, 799557 6699 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. కంట్రోలు రూంలో 24 గంటలు విధులు నిర్వహించేలా సిబ్బందికి ఉత్తర్వులు జారీ చేశారు. కలెక్టర్ బుధవారం రాత్రి మనుబోలు ప్రాంతంలో పర్యటంచారు. ప్రజలను కలుసుకున్నారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌లోనూ తుపాన్ కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. కమిషనర్ వై.నందన్ నగరంలో పర్యటించారు. భారీ వర్షాల కారణంగా కాలువులు అనేక చోట్ల గుర్రపు డెక్కలతో నిండిపో యాయి. సర్వేపల్లిలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, నెల్లూరు రూరల్ కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి దగ్గరుండి కాలువుల పూడిక తీయించారు. నెల్లూరు నగరంలో సిపిఎం నాయకులు పలు ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు ధైర్యం చెప్పారు.

శరవేగంగా రోడ్లకు మరమ్మతులు

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ :నగరవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు దెబ్బతిన్న ప్రధాన రహదారులకు మరమత్తులను వేగవంతంగా పూర్తి చేయాలని నగర కమిషనర్ నందన్ అధికారులను ఆదేశించారు. చిల్డ్రన్స్ పార్క్ రోడ్డు అపోలో హాస్పిటల్ కూడలి ప్రాంతంలో రోడ్డు దెబ్బతిని ఏర్పడిన భారీ గోతిని అధికారులతో కలిసి సందర్శించారు. దెబ్బతిన్న రోడ్డులో ప్రమాదవశాత్తు ఇరుక్కుపోయిన వాహనాన్ని కమిషనర్ దగ్గరుండి బయటకు తీయించారు.

50 గొర్రెలు మృతి

ప్రజాశక్తి - గుడ్లూరు రూరల్ :గుడ్లూరు మండలం, మోచర్ల వీరేపల్లి మధ్యలో ఉన్న నేషనల్ హైవే మీద తెలంగాణ చెందిన రాజు గొర్రెలు రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని కంటైనర్ ఢీకొట్టడం వల్ల సుమారు 50 గొర్రెలకు మృతిచెందాయి. దీనిపై ఫిర్యాదు అందడంతో గుడ్లూరు ఎస్ఐ వై వెంకట్రావు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమ నిర్మాణాలు తొలగింపు

ప్రజాశక్తి -నెల్లూరు కార్పొరేషన్ :నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశాల మేరకు స్థానిక హరనాధపురం ప్రాంతంలోని కాలువ పోరంబోకు స్థలాన్ని ఆక్రమించి చేపట్టిన నిర్మాణాన్ని పట్టణ ప్రణాళిక విభాగం అధికారుల నేతతంలో సిబ్బంది తొలగించారు. కమిషనర్ ఒక ప్రకటనలో కార్పొరేషన్ స్థలాలు, ప్రభుత్వ భూములు, రోడ్లు, డ్రైను కాలువలను ఆక్రమించి ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా తొలగించి వేస్తామని హెచ్చరించారు.

వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

అధికారులకు మంత్రి నారాయణ ఆదేశం

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్

ప్రస్తుతం వర్షాల నేపథ్యంలో అధికారులు ఎలాంటి వాతావరణ పరిస్థి తులునైనా ఎదుర్కునేందుకు సిద్ధంగా ఉండాలని, ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు గోమతి నగర్ మంత్రి క్యాంప్ కార్యాల యంలో ప్రస్తుత వాతావరణ పరిస్థితులపై అధికారులతో సమావేశం నిర్వహించారు. వర్షాలు విపరీతంగా కురుస్తున్న కారణంగా చేపట్టాల్సిన చర్యల గురించి దిశ నిర్దేశం చేశారు. వర్షపు నీరు సులువుగా ప్రవహించేలా తగిన ఏర్పాట్లు చేపట్టాలని, ఈ క్రమంలో కాలువలపై ఆక్రమణలు ఏమన్నా ఉంటే వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలంటూ ఆదేశించారు. పలు అంశాలపై మంత్రికి అధికారులు విన్నవించారు. చేపడుతున్న చర్యలను వివరించారు. వర్ష ప్రభావిత ప్రాంతాలను గుర్తించి ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. కాలువల్లో పూడికతీత పనులు చేయడం వల్ల నెల్లూరు కార్పొరేషన్ లో ఎక్కడా నీరు నిలవడం లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నెల్లూరులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం రూ.165 కోట్లు విడుదల చేశారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, టీడీపీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, కమిషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి నారాయణ

అవార్డు ప్రదానం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :దేశంలో అతిపెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదా రులలో (ఐపిపి) ఒకటైన మండల స ముద్ర తీరప్రాంతంలోని ఎస్.ఈ.ఐ.ఎల్.ఎనర్జీ ఇండియా లిమిటెడ్ ఉత్తమ సామాజిక సేవా అవార్డు దక్కింది.ఒకే వేదిక పై ఏకంగా 12 అవార్డులను సొం తం చేసుకొన్న ఘనత కూడా ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీకి ద కృడం విశేషం. ఈ సంస్థ నాణ్యత, నాయకత్వం మరి యు సామాజిక సేవలో అత్యుత్తమ విజయాలకు గుర్తిం పు పొందింది. తిరుపతిలో క్వాలిటీ సర్కిల్ ఫోరం ఆఫ్ ఇండియా (క్యూ.సీ.ఎఫ్.ఐ) నిర్వ హించిన చాప్టర్ కన్వె న్షన్ ఆన్ క్వాలిటీ కాన్సెప్ట్ (సీసీక్యూసీ)లో ప్రతి ష్టాత్మక మైన ఉత్తమ సామాజిక సేవా సంస్థ అవార్డుతో సహ మొత్తం 12 అవార్డులను కంపెనీ గెలుచు కుంది. ఈ కా ర్యక్రమం 'విక్షిత్ భారత్ కోసం ఆత్మ నిర్బార్' అనే థీమ్ పై జరిగింది. కంపెనీ తరపున సీస్నార్ హెడ్ ఆల్బర్ట్ దేవి డ్ పీటర్ ఉత్తమ సామాజిక సేవా సంస్థ అవార్డును అం దుకున్నారు. కంపెనీ కార్యకలాపాలు నిర్వహ ణ (క్యూ అండ్ ఎం) అధిపతి సునీల్ కుమార్ గుప్తాను లీడర్‌షిప్ ఎక్సలెన్స్ అవార్డుతో ఘనంగా సత్కరించారు.

పొగనారు పరిశీలన

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు 27 వ పొగాకు వేలం కేంద్రం వేలం నిర్వహణాధికారి బి. చంద్ర శేఖర్, సీనియర్ గ్రేడింగ్ ఆఫీసర్ రాజగోపాల్‌తో కలిసి నారుమడులను బధవారం సందర్శించి అధిక వర్ష పాతములో తీసుకోవలసిన జాగ్రత్త లు గురించి రెతులకి తెలియజేశారు.అధిక వర్షపాత సమయంలో పొగాకు నారుమడిలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. అధిక వర్షపాతం, తేమ,మబ్బుల వాతావరణం వలన సాధారణంగా నారుమడిలో తెగుళ్ల అధికంగా వస్తాయి. కొన్నిసార్లు నారుమడిలో తెగుళ్ళు అధికంగా వచ్చి పంటకు నష్టం కలుగజేస్తాయి. ఇటువంటి సమయంలో నారుమడిలో జాగ్రత్తలు పాటించి నాణ్యమైన నారును పొందవచ్చునని లధికారులు సూచించారు.

కందుకూరులో సంతకాల సేకరణ

ప్రజాశక్తి-కందుకూరు

మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం కందుకూరు పట్టణంలోని 15వ వార్డులో జరిగింది. 15 వ వార్డ్ అధ్యక్షులుగా షేక్ హాఫీజ్, మహిళా అధ్యక్షురాలుగా కరిమున్‌ని ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ,రాష్ట్ర బూత్ కమిటీ సభ్యులు గణేశం గంగిరెడ్డి,జిల్లా ఇంటలెక్చువల్ విభాగం అధ్యక్షులు రావులకొల్లు బ్రహ్మానందం,తల్లపనేని గోపి,షేక్ రహీం, జిల్లెళ్ళమూడి కోటేశ్వరరావు, షేక్ సుల్తాన్, దేవరకొండ ఆదిలక్ష్మి, ఎస్ డి బాబు,పటాన్ బి మున్నా, షేక్ షాకీర్, షేక్ కన్నా,దార్ల రాయుడు, అన్సార్, షేక్ ఖాదర్బాషా, శ్యామ్, మన్సూర్, అనిల్, ఫర్మానుల్లా, మల్లిబోయిన శివకష్ణ ఉన్నారు.

నేడు విద్యా సంస్థలకు సెలవు

ప్రజాశక్తి-నెల్లూరు :తుఫాను కారణంగా జిల్లాలో విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఈ నెల 23న (గురువారం) అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలు, అంగన్వాడీ పాఠశాలలకు సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, జూనియర్ కళాశాలకు సెలవు ప్రకటించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ఉత్తర్వులను అన్ని రకాల పాఠశాలలు, జూనియర్ కళాశాలల యాజమాన్యాలు విధిగా అమలుచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

లక్ష్మీనాయుడు కుటుంబానికి ప్రభుత్వం అండ

ప్రజాశక్తి-నెల్లూరు :ఈనెల 2న నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం, దారకానిపాడు గ్రామానికి చెందిన తిరుమల శెట్టి లక్ష్మీ నాయుడు హత్యకు గురికావడం దారుణమని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. బుధవారం నెల్లూరు నగరంలోని రోడ్లు భవనాలు అతిథి గృహంలో తిరుమల శెట్టి లక్ష్మీ నాయుడు కుటుంబ సభ్యులకు చెక్కులు అందజేసే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తిరుమల శెట్టి లక్ష్మీనాయుడు భార్యకి సుజాతకు రూ.5 లక్షల చెక్కును, కుమార్తెలు లహన్వి శ్రీ, తన్వి శ్రీలకు రూ.5 లక్షలు, తిరుమల శెట్టి భార్గవ నాయుడుకి రూ.3 లక్షలు, తిరుమల శెట్టి పవన్ కుమార్‌కు రూ.5లక్షల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ సిఎం నారా చంద్రబాబు నాయుడు లక్ష్మీ నాయుడు హత్య ఉదంతంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారన్నారు. కుటుంబానికి అన్ని విధాల అండగా నిలవాలని నిర్ణయించారన్నారు. అందులో భాగంగా నగదు తో పాటు వారి కుటుంబ సభ్యులకు రెండు ఎకరాలు వంతున మొత్తం ఆరు ఎకరాల భూమిని కేటాయించినట్లు తెలిపారు. పిల్లల చదువులను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. హత్యాకాండలో వెన్నుపూసకు దెబ్బ తగిలి ఆసుపత్రిలో వైద్య చికిత్సలు పొందుతున్న తిరుమల శెట్టి పవన్ కుమార్‌కు రూ.5 లక్షలు, నాలుగు ఎకరాల భూమిని పంపిణీ చేశామన్నారు. గాయలతో బాధపడుతున్న తిరుమల శెట్టి భార్గవ నాయుడుకు రూ.3 లక్షల ప్రభుత్వం చెల్లించిందన్నారు.కేసుపై ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటుచేసి వీలైనంత త్వరగా నేరస్తులకు శిక్షపడే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుం టుందన్నారు. ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇద్దరు స్నేహితులు మధ్య వ్యక్తిగత సమస్యల నేపథ్యంలో హత్య చోటు చేసుకుందన్నారు. జరిగిన ఘటనపై ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి లక్ష్మీ నాయుడు కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకునే విధంగా చర్యలు తీసుకున్నారన్నారు. ఇటువంటి దుర్ఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. చివరగా బాధితురాలు సుజాత మాట్లాడుతూ ఇది కేవలం వ్యక్తిగత కక్షలతో జరిగిందని, రాజకీయ అంశాలు ఏమీ లేవనితెలిపారు. ప్రభుత్వం వేగంగా స్పందించి ఆదుకుందన్నారు. నేరస్తులను కఠినంగా శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారి అనూష, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎం .శేఖర్ పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న మంత్రి నారాయణ

అష్ఫాఖుల్లా ఖాన్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-నెల్లూరు

స్వాతంత్రోద్యమ చరిత్ర యువత తెలుసుకోవాలని ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ అన్నారు. బుధవారం నగరంలో స్థానిక బాలాజీ నగర్ లోని డాక్టర్ రామచంద్ర రెడ్డి భవన్ నందు ఆవాజ్ జిల్లా కార్యాలయంలో స్వాతంత్ర సమరయోధుడు అష్ఫాఖుల్లా ఖాన్ 125వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడుతూ స్వతంత్ర పోరాట చరిత్ర ప్రతి ఒక్కరు కూడా తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నేటి యువత 27 సంవత్సరాల వయసులో మత్తు పదార్థాలకు ఇంటర్నెట్ కు బానిసలుగా అవుతున్నారని యువత పోరాటయోధుల చరిత్ర గురించి తెలుసు కోవాలన్నారు. సామాజిక సమస్యలపై అవగాహన కలిగి ఉండాలని అప్పుడే దేశంలో జరుగుతున్న పరిణామాలు అర్థమవుతాయన్నారు.ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వి నరేంద్ర మాట్లాడుతూ విద్యార్థులు స్వతంత్ర పోరాటం చరిత్ర గురించి అవగాహనా చేసుకోవాలని అప్పుడే యువకిషోరం అష్ఫాఖుల్లా ఖాన్ లాంటి వారి బలిదానాలు తెలుస్తాయన్నారు. ఆవాజ్ నగర కార్యదర్శి షేక్ రియాజ్ మాట్లాడుతూ లౌకిక రాజ్యాంగాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కలిసి కట్టుగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు రియాజ్ షేక్, ఐద్వా నగర కమిటీ సభ్యులు రెహినుమా, డివైఎఫ్ఐ నగర అధ్యక్షులు జగదీష్, శ్రీనివాసులు, ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు టి విక్రమ్, జిల్లా కార్యదర్శి వి నరేంద్ర, యస్వంత్, సుమంత్, సుధాకర్ పాల్గొన్నారు.

అష్ఫాఖుల్లా ఖాన్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఆవాజ్ నాయకులు

ప్రయివేటీకరణ విధానాలు విడనాడాలి : సిఐటియు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :జెన్కో, ట్రాన్స్కో, డిస్కమ్‌లలో ప్రయివేటీకరణ విధానాలు విడనాడాలని సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా డిమాండ్ చేశారు. అక్టోబర్ 22వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా సిఐటియు జిల్లా కమిటీల ఆధ్వర్యంలో వి ద్యుత్ రంగంలో జిల్లాలో ఉన్న అన్ని సబ్ స్టేషన్లు పర్య టించాలని సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ నిర్ణయం చేసిన ని ర్ణయం మేరకు రాజా బుధవారం తోటపల్లిగూడూరు మండలంలో పర్యటించారు. ఆయన నరుకూరు సబ్ స్టేషన్లోని కాంట్రాక్ట్ కార్మికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ కాంట్రా క్ట్ కార్మికుల్ని సంస్థలో విలీనంచేసి రెగ్యులర్ చేయాలని, విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కార్మికులందరికీ ఒకే క్యా డర్ ఒకే వేతనం ఇవ్వాలని రాజా డిమాండ్ చేశారు.

కార్మికులకు రెయిన్ కోట్లు

ప్రజాశక్తి -నెల్లూరు కార్పొరేషన్ : నగరంలో కురుస్తున్న భారీ వర్షాలలో పారిశుధ్య నిర్వహణ పనులను పూర్తిస్థాయిలో నిర్వహించేందుకు కార్మికులకు అవసరమైన రెయిన్ కోట్లను నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశాల మేరకు పంపిణీ చేశారు. 24/3 కల్లూరు పల్లి శ్రీలంక కాలనీ వార్డు సచివాలయం పరిధిలోని పారిశుధ్య కార్మికులకు వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శి బ్రహ్మ నాయుడు రెయిన్ కోట్లను అందజేశారు.వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శి ముని కిరణ్, వి.ఆర్.ఓ జనార్దన్, వెల్ఫేర్ కార్యదర్శి చెంచు లక్ష్మి, ప్లానింగ్ కార్యదర్శి హసన్ పాల్గొన్నారు.

ముగ్గురిపై కేసు నమోదు

ప్రజాశక్తి - సైదాపురం : మైనర్ బాలికను వేధించి బలవంతంగా ప్రయత్నించిన వారిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదైంది. ఈ మేరకు ఆ కేసులో నన్నెం ప్రేమ్ రాజ్, చింతా సాయి నివాస్, గానుగపెంట శరత్ కుమార్‌లను అరెస్ట్ చేసి కోర్ట్ ఎదుట హాజరుపరచినట్లు సైదాపురం ఎస్ఐ క్రాంతికుమార్ తెలిపారు.

అన్నప్రసాదం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణం కనిగిరి రోడ్డులో శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా మాల ధారణ స్వాములకు బుధవారం అయ్యప్ప స్వామి సేవా సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాద వినియోగం ప్రారంభించారు.. అయ్యప్ప స్వామి సేవా సంఘం సభ్యులు గురు స్వామి కె ఎస్ వెంకటేశ్వర్లు, నల్లబోతుల మురళి, కాటా చెంచురామయ్య, ఇస్కాల వెంకట నరసింహం, దాసరి శ్రీను,ఉన్నం వీరాస్వామి, మాదాల వెంకటేశ్వర్లు, వీరితోపాటు పిడికిటి వెంకటేశ్వర్లు,దామా మల్లేశ్వరరావు,వడ్లమూడి సురేష్, గుర్రం మాల్యాద్రి,చక్కా వెంకట కేశవరావు ఉన్నారు.

విస్తారంగా వర్షాలు..!

- పొంగిన ఉప్పుటేరు
- నిలిచిన రాకపోకలు
- పెరిగిన 'రాళ్లపాడు' నీటిమట్టం

ఉధృతంగా ప్రవహిస్తున్న ఉప్పుటేరు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు ప్రాంతంలో గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరిపిలేని వర్షాల కారణంగా జనజీవనం స్తంభించింది. అనేక ప్రాంతాల్లో రోడ్లు జలమయమై రాకపోకలకు అంతరాయం. ఏర్పడింది. ఉలవపాడు మండలం బద్దిపూడి నుంచి మాచవరం వచ్చే రహదారిలో ఉప్పుటేరు పరవళ్ళ తొక్కుతూ ప్రవహించడంతో పోలీసులు ఆ రహదారిలో రాకపోకలనం నిలిపివేశారు. కందుకూరు నియోజకవర్గం అనేక సాగునీటి చెరువులకు నీటిని అందించే వి ఆర్ కోట ఆనకట్ట వ్యవస్థ నీటి ప్రవాహం కొనసాగుతుంది.

15 అడుగులకు చేరిన 'రాళ్లపాడు' నీటిమట్టం

లింగసముద్రం : రాళ్లపాడు ప్రాజెక్టు నీటిమట్టం బుధవారం సాయంత్రానికి 15 అడుగులకు చేరింది.తుఫాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్టులో నీటిమట్టం పెరిగింది. మంగళవారం రాత్రి ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాలకు ప్రాజెక్టులోనికి నీరు వచ్చి చేరుతుంది. మంగళవారం రాత్రికి 11 అడుగులు ఉన్న ప్రాజెక్టు నీటిమట్టం బుధవారం సాయంత్రానికి 15 అడుగులకు చేరడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ప్రాజెక్టు వద్ద అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ పరిస్థితిని ఉన్నతాధికారులకు తెలియజేస్తున్నారు.ప్రాజెక్టు ఎగువ ప్రాంతం నుండి నీటి ప్రవాహం ఉండడంతో ప్రాజెక్టు నీటిమట్టం పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

సబ్ కలెక్టర్ పర్యవేక్షణ

తుపాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రాళ్లపాడు ప్రాజెక్ట్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించి తెలియజేయాలని కందుకూరు సబ్ కలెక్టర్ దామెర హిమ వంశీ అన్నారు. బుధవారం మధ్యాహ్నం ఆయన రాళ్లపాడు ప్రాజెక్టును సందర్శించి ప్రాజెక్టులోకి వచ్చే వరద నీటి అంచనా వివరాలను ప్రాజెక్టు డిఈ వెంకటేశ్వర్లు సబ్ కలెక్టర్ కు వివరించారు.మరో రెండు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అనునిత్యం అప్ర మత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు నీటిమట్టం 16 అడుగులకు చేరిన తర్వాత ప్రాజెక్టు కింది ప్రాంతంలోని ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఈయన వెంట తహసిల్దార్ కోటేశ్వరరావు, ఎంపీడీవో కట్టా శ్రీనివాసులు, రెవెన్యూ ఇనిస్పెక్టర్ రమణయ్య, ప్రాజెక్టు ఏఈ మనోహర్,ఉన్నారు.

పాఠశాలల్లో నిలిచిన నీరు

తుపాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలో వాగులు వంకలు పొర్లుతున్నాయి. రెండు రోజులుగా మండలంలో విస్తారంగా వర్షాలు పడుతున్నాయి .మండలంలో మంగళవారం రాత్రి కురిసిన వర్షాలకు 96 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. దీంతో చెరువులకు నీరు చేరింది. పెద్దపవని దగ్గర ఉన్న ఉప్పుటేరు ఉదతంగా ప్రవహిస్తుంది. లింగసముద్రం కొత్తచెరువు,పాత చెరువు, మొగిలిచర్ల చెరువుకు నీరు చేరింది.భారీ వర్షాలు పడడంతో లింగసముద్రం పంచాయతీలోని బీసీ కాలనీలోని నివాసాల్లోకి నీరు చేరాయి. తహసిల్దార్ కోటేశ్వరరావు,ఎంపీడీవో కట్ట శ్రీనివాసులు, బీసీ కాలనీలో గహాలను పరిశీలించారు. వెంటనే అధికారులు స్పందించి నీటిని తొలగించేలా చర్యలు తీసుకున్నారు. భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ కోటేశ్వరరావు చెప్పారు. వర్షాలు వల్ల ఇబ్బందులు కలిగితే వెంటనే తెలియజేయాలని చెప్పారు.వెంగళపురం ప్రాథమిక పాఠశాలల ఆవరణం నీటితో నిండిపోయింది.

ప్రజాశక్తి-గుడ్లూరు : గుడ్లూరులో భారీ వర్షం కురవడంతో గుడ్లూరు సమీపంలో ఉన్న ఉప్పుటేరు పొంగి ప్రవహిస్తుంది. మంగళవారం రాత్రి నుంచి బుధవారం మధ్యాహ్నం 3 గంటల వరకు విరామం లేకుండా వర్షం కురిసింది. గుడ్లూరు బసిరెడ్డి పాలెం రహదారిలో ఉప్పుటేరుపై నిర్మించిన చప్టాపై నాలుగు అడుగులకు పైగా నీటి ప్రవాహం రావడంతో ఏరు దాటేందుకు వీలు లేకుండా పోయింది. గుడ్లూరు నుంచి చిమిడిదిపాడు వెళ్లే రహదారిలోని ఏలికేరు పొంగి ప్రవహించింది.

ఉలవపాడు : భారీ వర్షాల ప్రభావంతో మండలంలోని వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ అంకమ్మ తెలిపారు. బద్దిపూడి – మాచవరం మధ్యలో ఉన్నటువంటి ఉప్పుటేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ప్రజలు ఉప్పుటేరు దాటి మాచవరం –బడ్డిపూడి మధ్య రాకపోకలు చేయడం ఇబ్బందిగా మారింది. ప్రజలు వర్షాల కారణంగా ఆపదలో ఉంటే 9121102205 ఫోన్ నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

రాళ్లపాడుప్రాజెక్టు అధికారులతో చర్చిస్తున్న సబ్ కలెక్టర్

అప్రమత్తంగా ఉండాలి : బుర్రా

ప్రజాశక్తి-కందుకూరు : రెవెన్యూ, విద్యుత్, ఇరిగేషన్ అధికారులు అందుబాటులో ఉండి ప్రజలకు వర్షాల కారణంగా ఇబ్బందులు తలెత్తకుండా చూడాలిని వైసిపి కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ కోరారు.నియోజకవర్గంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలను దష్టిలో పెట్టుకొని నియోజకవర్గం అధికారులు అప్రమత్తతో వ్యవహరించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి,మాజీ శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ ఒక ప్రకటనలో కోరారు.

లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు : భారీ వర్షాల దృష్ట్యా నియోజకవర్గంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలను దష్టిలో పెట్టుకొని నియోజకవర్గ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తంగా ఉంచాలని అధికారులకు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు.అధికారులు త్వరితగతిన స్పందించి లోతట్టు ప్రాంత ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకుంటూ అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని,అదేవిధంగా మంచినీరు, ఆహారము అవసరమైన చోట్ల అందించాలని కోరారు.భారీ వర్షాల కారణంగా ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు నియోజ కవర్గంలోని చెరువులకు ఎంత మొత్తంలో నీరు వస్తుంది తెలుసుకుంటూ చెరువుల దిగువ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. లక్ట్రికల్ అధికారులు భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా వ్యవహరించాలని సమస్య ఉన్నచోట సమస్యను త్వరితగతిన పరిష్కరించే విధంగా సిబ్బంది అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే తెలిపారు.


నివాళులర్పిస్తున్న దృశ్యం

ఘనంగా అష్ఫాఖుల్లాఖాన్125 జయంతి

ప్రజాశక్తి-కోవూరు:స్వాతంత్ర సమరయోధుడు అష్ఫాఖుల్లా ఖాన్ 125వ జయంతి కార్యక్రమాన్ని స్థానిక జక్కా వెంకయ్య భవనంలో ఆవాజ్ నాయకులు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎస్కె బాబు, మారుబోయిన సుబ్బారావులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆవాజ్ మండల కార్యదర్శి ఎస్కె చాన్‌బాషా మాట్లాడుతూ అష్ఫాఖుల్లాఖాన్ స్వాతంత్ర్య పోరాట చరిత్ర ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ అష్ఫాఖుల్లా ఖాన్‌ను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో ఆవాజ్ నాయకులు బాబు, హరి, ఎజ్దానీ, మాబాషా, షఫీ, పాతిమా, సురేష్, మస్తాన్, సందాని, నజీర్ పాల్గొన్నారు.

పీడిత ప్రజల పక్షపాతి ఐఎఎస్ శంకరన్

ప్రజాశక్తి-కావలి:పీడిత ప్రజల పక్షపాతి, ఐఎఎస్‌లకు ఆదర్శ ప్రాయుడు, కీర్తిశేషులు ఎస్. ఆర్. శంకరన్ అని లోక్‌సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి పేర్కొన్నారు.

అక్టోబర్ 22 న తమిళనాడు రాష్ట్రం తంజావూరులో జన్మించినారు ఐఏఎస్ అధికారి ఎస్ ఆర్ శంకరన్ జయంతి సందర్భంగా బుధవారం ఉదయగిరి రోడ్ లోని ఎస్ ఆర్ శంకరన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మాలకొండా రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఆర్. శంకరన్ 91 జయంతి తమిళనాడు రాష్ట్రంలో జన్మించి ఉన్నత విద్యను అభ్యసించి ఐఎఎస్ పాసై ఏపీ క్యాడర్లో కలెక్టర్ గా వివిధ హోదాలలో పని చేసినారు.నెల్లూరు కలెక్టర్గా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శిగా, త్రిపుర రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీగా పనిచేసి నీతి నిజాయితీ నిరాడంబరంగా పనిచేసే పరిపాలనా దక్షుడిగా పేరు తెచ్చుకున్నారు. ఆయన 1976 లో వెట్టి చాకిరి నిర్మూలనా చట్టాన్ని తీసుకువచ్చి పీడిత ప్రజలకు దళితులకు ఎంతగానోఉపయోగపడ్డారు.వారు బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం జీవితాంతం కృషి చేసిన ప్రజల చేత ప్రశంసలు పొందారు. శంకరన్‌కు ఘనంగా నివాళులర్పించారు.

గిరిజన కాలనీలో పర్యటన

ప్రజాశక్తి-అల్లూరు: నగర పంచాయతీ పరిధిలో నాలుగు రోజులుగా కురుస్తున్న విస్తారమైన వర్షపాతం నేపథ్యంలో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ సభ్యులు దాసరపాలయ్య రామాపురం గిరిజన కాలనీ, రాజారాం రెడ్డి కాలనీ,కోళ్ళఫారం సంఘం గిరిజన కాలనీ లో పర్యటించారు. రామాపురం గిరిజన కాలనీలో స్కూల్ ని సందర్శించిన దాసరపాలయ్య 350 కుటుంబాలు నివసిస్తున్న కాలనీలోని స్కూల్లో కేవలం ఏడుగురు విద్యార్థులే విద్యను అభ్యసించడంపై గిరిజనులు విద్యకు ఎంత దూరంగా ఉన్నారని కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. అధికారులు గిరిజన ప్రాంతాలలో చదువు పట్ల చైతన్యాన్ని తీసుకురావాలని వారు తెలియజేశారు. నాలుగు రోజులుగా కురుస్తున్న విస్తారమైన వర్షపాతం కారణంగా గిరిజన ప్రాంతాలు నీట మునిగినయ కొంటు ఉండా, నీరు అందుబాటులో ఉండా, అని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. తుపాను హెచ్చరిక నేపథ్యంలో అధికారులు ముందస్తు చర్యలు తీసుకొని గిరిజన ప్రాంతాల్లో ఉన్నటువంటి వారికి ఆహారం అందించడంలో వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని చర్యలు చేపట్టాలని వినతిపత్రం అందజేశారు.

పిల్లి వాగు పరిశీలన

ప్రజాశక్తి-దగదర్తి :మండలంలోని చౌట పుత్తేడు, పెద్దపుత్తేడు గ్రామాల మధ్యలో ప్రవహిస్తున్న పిల్లి వాగును తహశీల్దార్ పి.కృష్ణ, ఎస్ఐ జంపాని కుమార్ పరిశీలించారు. అనంతరం ఉప్పుగుంటపాలెం చెరువు స్థితిగతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లి వాగు వర్షాలు కారణంగా రాత్రికి ఉధతంగా ప్రవహించే అవకాశం ఉండడం వలన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అంతేగాక వాహనాలు

వాగును పరిశీలిస్తున్న దృశ్యం

ప్రయాణించే ప్రయాణికులకు తగు జాగ్రత్తలను తీసుకోవాలని సూచించారు వాతావరణం శాఖ ఈనెల 25 వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పడంతో కురిసిన వర్షానికి కాలువలు, చెరువులు తెగిపోయే అవకాశం ఉండడంతో ప్రజల ఆస్తి .ప్రాణ నష్టం .జరగకుండా ఉండేందుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు ఇప్పటికే గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా కొన్ని చెరువులు నిండిపోవడంతో ప్రజలు అపరిమితంగా ఉండాలని కోరారు. మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో కాల్ సెంటర్ ఏర్పాటు చేశారు. 24 గంటల్లో ప్రజలకి ఈ కాల్ సెంటర్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రజలకు ఎటువంటి సమస్య ఎదురైనా వెంటనే కాల్ సెంటర్ ఫోన్ చేయాలని కోరారు. కార్యక్రమంలో విఆర్ఓ నాగరాజు, బాలయ్య పాల్గొన్నారు.

వెంగమాంబను దర్శించుకున్న మంత్రి ఆనం

ప్రజాశక్తి-దుత్తలూరు మండలంలోని నర్రవాడ శ్రీ వెంగమాంబ ఆలయాన్ని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ లు దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేవాదాయ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన

దర్శించుకుంటున్న మంత్రి ఆనం

మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆలయ పునఃనిర్మాణంకు పది కోట్ల నిధులు మంజూరు చేశారు. ముందుగా దేవాదాయ, రెవెన్యూ అధికారులు సమన్వయంతో ఆలయ ప్రాంగణం మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. దాతల సహకారంతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ప్రాంతీయ కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్, మాజీ ఎమ్మెల్యే కంభం విజయ రామిరెడ్డి, మాజీ జెడ్పి చైర్మన్ చెంచల బాబు యాదవ్, దేవాదాయ శాఖ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా జొన్నవాడలో ఆకాశ దీపోత్సవం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం:కార్తీక మాసం ప్రారంభాన్ని పురస్కరించుకొని జొన్నవాడ శ్రీ మల్లికార్జున స్వామి సమేత కామాక్షితాయి అమ్మవారి దేవస్థానంలో ఆకాశ దీపోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. ఆలయ ప్రాంగణం దీపాల వెలుగులతో కాంతులీనగా, భక్తుల నినాదాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి దేవస్థాన చైర్మన్ తిరుమూరు అశోక్ రెడ్డి, సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి, పాలక మండలి సభ్యులు హాజరై

ఏర్పాట్లను పర్యవేక్షించారు.ముందుగా ఆలయ అర్చకులు శ్రీ స్వామి వారి ధ్వజస్తంభం వద్ద ప్రత్యేక కంచు పాత్రలో దీపం వెలిగించి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు దీపోత్సవాన్ని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు కీలుకుప్ప శ్రీనివాసులు, ముంగర సుధాకర్, ఆలయ సిబ్బంది, అర్చకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్తీక మాస ఆరంభాన్ని పురస్కరించుకొని జరిగిన ఈ ఆకాశ దీపోత్సవం జొన్నవాడ దేవాలయాన్ని భక్తి కాంతులతో ప్రకాశింపజేసింది.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి:రైతుసంఘం

ప్రజాశక్తి-అనంతసాగరం:భారీ వర్షాల కారణంగా చేతికి వచ్చిన వరి పంటలు నీటి మునిగిన ముస్తాపురం, పాతాళపల్లి, గోవిందం పల్లి, ఉప్పలపాడు గ్రామాలో ఉండే పొలాలను సిపిఎం, రైతు సంఘం ఆధ్వర్యంలో నాయకులు పరిశీలించారు. రైతులు నాయకుల ఎదుట కంటతడి పెట్టుకున్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలె వెంగయ్య మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా చేతికి వచ్చిన వరి పంట, వేరు శనగ పంట పూర్తిగా నీట మునిగినా యన్నారు. ఈ వర్షాల కారణంగా ఎకరాకు 40 వేల రూపాయలు రైతులు నష్టపోయారని

వరిని పరిశీలిస్తున్న నాయకులు

అన్నారు.ప్రభుత్వం వెంటనే రైతులను నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలన్నారు.సిపిఎం అనంతసాగరం మండల కార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడుతూ తడిసిన ధాన్యాని ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలన్నారు. మండలంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలో కేవలం అధికార పార్టీ వారు చెప్పిన వారికే కొనుగోలు చేస్తున్నట్లు, తమ ధాన్యం కొనాలని రైతు అడిగితే మీరే మిల్లర్ లతో మాట్లాడు కోవాలని, లేకుంటే దళారులకు అమ్ముకో వాలని చెబుతున్నారన్నారు. కొనుగోలు కేంద్రాలో లోడు ధాన్యం ఎత్తడానికి కమీషన్లు అడుగుతున్నారని తమ వద్ద రైతులు ఆవేదన వ్యక్తం చేశార న్నారు.భారీ వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించే వరకు వారికి సిపిఎం, రైతు సంఘం అండగా నిలబడి పోరాడుతుందన్నారు. కార్యక్రమ ంలో సిపిఎం నాయకులు జక్రయ్య, నాగులూరు వెంకటేష్, రైతు సంఘం మండల అధ్యక్షుడు నరసింహ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కావలి:మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం కావలి పురపాలక సంఘం కార్యాలయం ముందు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నవంబర్ మూడు సమ్మెలో భాగంగా దశలవారీగా నిరసన కార్య క్రమం చేపడతామని పారిశు ధ్య ఇంజినీరింగ్ డ్రైవర్.విభాగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించడంలోప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరి స్తుందన్నారు.

పట్టణ ప్రాంతంలో పెరుగుతున్న జనాభా కనుగుణంగా కార్మికులను నియమించకపోవడంతో అదనపు పని భారం కార్మికులపై పడుతుం ద న్నారు.కార్మికులు అనారోగ్యం పాల వుతున్నారని పురపాలక సంఘంలో కార్మికులకు దుస్తులు, సబ్బులు, నూనెలో రైన్ కోట్లు కనీస సౌకర్యాలు కూడా అందించడం లేదన్నారు. గత ప్రభుత్వం లో జరిగిన మున్సిపల్ సమ్మె విరమణ ఒప్పందంలో ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు జరపడం లేదని సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదన్నారు. పర్మినెంట్ కార్మికులు పెండింగ్లో ఉన్న డి.ఎ. బకాయిలను విడుదల చేయాలని, మరణించిన కార్మికుల స్థానంలో తిరిగి కుటుంబ సభ్యులను అవుట్సోర్సింగ్ విధాన లో నియమించాలన్నారు. మున్సిపల్ కార్మికుల ప్రస్తుతం ఉన్న బ్యాంక్ ఖాతాల నుండి యాక్సిస్ బ్యాంకులోకి మళ్ళించు కోవాలని కమిషనర్లు ఒత్తిడి ఆపాల న్నారు.

కార్మికులకు జిల్లా కలెక్టర్ జీఓ ప్రకారం వేతనాలు పెంచాలన్నారు. కార్మికు లకు పెండింగ్లో ఉన్న జీతాలు వెంటనే చెల్లించాల న్నారు.మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమస్యలను పరి ష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేని పక్షంలో నవంబర్ మూడో తేదీన సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్య క్రమానికి మున్సిపల్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శి వై. ఆదినారా యణ,టి వెంకటేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లె అంకయ్య, సిపిఐ నాయకులు దమ్ము దుర్గాబాబు, ఎంవె ంకటేశ్వర్లు గుర్రం వేణు తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న నాయకులు

కలుజుపై వంతెన నిర్మించాలి

ప్రజాశక్తి-నెల్లూరు:నెల్లూరు రూరల్ మండలం, ములుమూడి గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు చెరువు నుంచి కల్జు పై ప్రమాదకరంగా నీళ్ల పారుతూ ద్విచక్ర వాహనదారులకు, ప్రయాణికులకు అనేక ఇబ్బందులను ఎదుర్కొం టున్నారు. సర్వేపల్లి ,నెల్లూరు రూరల్ మండలాలను కలుపుతూ ప్రధాన రహదారి కావడంతో గ్రామాల నుంచి ఉపాధి కోసం నెల్లూరుకు వెళ్లే కార్మికులు ఎక్కువగా ద్విచక్ర వాహనదారులు ఆటో సోదరులు ఆ నీటి తోపుడికి పడి పోయి ప్రమాదాలకు గురవుతున్నారు. ఈవిషయం అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినప్పటికీ కలుజు పై బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం లేదు. వంతెన నిర్మించాలని సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు జరిపారు.అధికారుల్లో , నాయకులలోఎటువంటి స్పందన లేదు. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు నీటి ప్రవాహం ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది కనుక ఇప్పటికైనా స్పందించి ములుముడి కల్జు పై బ్రిడ్జిని వెంటనే నిర్మించాలని సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ డిమాండ్ చేసింది.

రోడ్డు పైకి నీరు వస్తున్న దృశ్యం

సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన

ప్రజాశక్తి-కోవూరు:కొడవలూరు మండలం, పెమ్మారెడ్డి పాలెం గ్రామంలో చెరువు దిబ్బ నుండి రమణారెడ్డి గుంట వరకు రూ.8 లక్షల వ్యయంతో నిర్మించబోయే సిమెంట్ రోడ్డు పనులకు బుధవారం శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్ల నాయుడు, టిడిపి మండల యువత అధ్యక్షుడు బద్దిపూడి సూర్య, సచివాలయం సిబ్బంది, గ్రామ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలు నాపా వెంకటేశ్వర్ల నాయుడును, పంచాయతీ నాయకుడు సూర్యని శాలువాతో సన్మానించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధి పట్ల చూపుతున్న శ్రద్ధకు కృతజ్ఞతలు తెలుపుతూ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టాలని గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు.

శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

చెరువులోని చేపలకు వేలం

ప్రజాశక్తి-జలదంకి:రామరపాడు చెరువుల వేలం స్థానిక సర్పంచ్ ఉన్నం సరస్వతి ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. గ్రామంలోని మూడు చెరువులను చేపల పెంపకంకు వేలం నిర్వహించారు. కొత్తచెరువు మద్దతు ధర 77 వేల రూపాయలు కాగా, హెచ్చుపాటగా ఒక లక్ష 31వేల రూపాయలకు గ్రామానికి చెందిన తలపల మాల్యాద్రి దక్కించుకున్నారు. ఊర చెరువు మద్దతు ధర 31 వేల రూపాయలు కాగా, హెచ్చుపాటగా 32 వేల రూపాయలకు గ్రామానికి చెందిన పొంకం వెంకటేశ్వర్లు దక్కించుకున్నారు. పులిగుంట చెరువు మద్దతు ధర 11వేల రూపాయలు కాక, హెచ్ ఓ పాటగా 17వేల రూపాయలకు గ్రామానికి చెందిన సానబోయిన చైతన్య దక్కించుకున్నారు. ఈ వేలం కార్యక్రమంలో గ్రామ నాయకులు ఉన్నం రవీంద్ర, విస్తరణ అధికారి ఎస్ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి రాజ్యలక్ష్మి, పంచాయతీ వార్డు మెంబర్లు,పాటదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎంఎల్ఏ సహకారంతో అభివృద్ధి.

ప్రజాశక్తి-బిట్రగుంట: కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి సహకారంతో బోగోలు మండలంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని బోగోలు మండల టిడిపి కన్వీనర్ మాలే పాటి నాగేశ్వరరావు పేర్కొన్నారు. బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ ఇబ్రహీంపేట గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు ఇంటిలోకి మురుగు నీరు చేరిందని, పత్రికల్లో ప్రచురించారు. వార్తకు స్పందించిన అధికారులు లోతట్టు ప్రాంతాలు పరిశీలించారు. జెసిపి సహాయంతో మురుగు కాలువలో పేరుకుపోయిన చెత్తను తీసివేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ విశ్వనాథ రావుపేట పంచాయతీ ఇబ్రహీంపేట నుండి చెరువు వరకు ఉన్న మురుగు కాలువ పెట్రోల్ బంకు, ప్రయివేటు ఐటిఐ కాలేజీ వద్ద, దుకాణా రులు కాలువ మట్టిలో కూరుకుపోయింది. నీరు పోయే మార్గం లేక ఇళ్లల్లోకి మురుగు నీరు వచ్చాయని, జె,సి,బి సహాయంతో మట్టిని, ప్లాస్టిక్ వ్యర్ధలను తొలగించి చర్యలు తీసుకు న్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, విశ్వనాథ రావుపేట పంచాయతీ సెక్రటరీ జాలయ్య, కావలి ఏఎంసీ డైరెక్టర్ లేళ్లపల్లి సుధీర్ బాబు, విశ్వనాథరావుపేట సీనియర్ నాయకులు గండూరి శ్రీనివాసులు, టిడిపి సీనియర్ నాయకులు పేట శ్రీధర్, తోట ప్రసాద్, చిలక జయ రామయ్య,అహ్మద్ బాషా తదితరులున్నారు.

పనులను పరిశీలిస్తున్న నాయకులు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ద్రోణి కారణంగా తుపాను వల్ల భారీగా కురుస్తున్న వర్షాల వల్ల విద్యుత్ స్తంభాలు అన్ని బాగా తడిచి ఉండటం వలన కొన్ని సందర్భాలలో విద్యుత్ స్తంభం వద్ద విద్యుత్ సరఫరా అయ్యే అవకాశం ఉంది. భారీ గాలుల వలన విద్యుత్ స్తంభాలు విరిగి పడవచ్చును. ప్రజలందరూ గమనించి, విద్యుత్ స్తంభాలను తాకవద్దని, విద్యుత్ స్తంభాలకు ట్రాన్స్ఫార్మర్ దగ్గరకు వెళ్లకూడదని తెలియజేస్తున్నామని విద్యుత్ శాఖ ఆత్మకూరు టౌన్ సెక్షన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు జమీల బేగం ఈ సందర్భంగా తెలియజేశారు.

ప్రజాశక్తి-కలిగిరి:వాతారణ శాఖ జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాలను అనుసరించి, తహశీల్దార్ మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహిం చారు.మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే పరిస్థితులలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఏమైనా ఇబ్బందులు ఎదురైనా పక్షంలో తహశీల్దార్ వారి కంట్రోల్ రూమ్ నెంబర్ 9440866768 నందు సమాచారం అందించాలని కోరారు.

ప్రజాశక్తి-జలదంకి:నైరుతి బంగాళాఖాతంలోని అల్పపీడనం వల్ల కురుస్తున్న వర్షాల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జలదంకి ఎస్ఐ లతీపున్నీసా సూచించారు. బుధవారం ఆమె జలదంకి తమ్మసముద్రం రోడ్డు మార్గంలోని గోపనపాలెం చప్టాపై పొర్లుతున్న ఊళ్ళ వాగు ఉధతిని పరిశీలించారు. ఈ మార్గంలో ద్విచక్ర వాహనదారులు ప్రయాణం చేయొద్దంటూ సూచించారు. వర్షం ఎక్కువ అయితే నీటి ప్రవాహం కూడా పెరుగుతుందని కాబట్టి ప్రజలు ఇల్ల వద్దే సురక్షితంగా ఉండాలని తెలిపారు. ఏవైనా ప్రమాదాలు చోటు చేసుకుంటే తమకు వెంటనే సమాచారం అందించాలని కోరారు.

లోతట్టు ప్రాంతాలు పరిశీలన

ప్రజాశక్తి-సంగం:మండలంలో పలు లోతట్టు ప్రాంతాలను తహశీల్దార్ సోమ్లా నాయక్, ఎస్ఐ రాజేష్ పరిశీలించారు. కోలగట్ల గ్రామంలోని ఎస్సీ కాలనీను పరిశీలించి.. భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఎటువంటి ఇబ్బందులు వచ్చిన వెంటనే తమకు సమాచారం అందించాలని సూచించారు. అదేవిధంగా పెరమన గ్రామం వద్ద ఉధతంగా ప్రవహిస్తున్న బీరా పేరు వాగును పరిశీలించారు. అనంతరం వంగల్లు గ్రామంలో కలుజును పరిశీలించారు. భారీ వర్షాల నేపథ్య ంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసరమైతే తప్ప రాకపోకలను వాయిదా వేసుకోవాలని తెలియజేశారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెంమండలంలోని దామర మడుగు గ్రామం గిరిజన కాలనీని స్థానిక తాసిల్దార్ అంబటి వెంకటేశ్వర్లు బుధవారం పరిశీలించారు. అధిక వర్షాల కారణంగా పెన్నా నది ఉదతి పై కాలనీవాసులకు ఆయన పలు జాగ్రత్తలు వివరించారు. ఎలాంటి అవసరాలు ఉన్న తమకు ఫోన్ చేయాలన్నారు. వరద ఎక్కువైనచో దగ్గర్లోని సురక్షిత ప్రభుత్వ భవనాల్లోకి వెళ్లాలని ఆయన తెలియజేశారు. కాలనీవాసులు కురుస్తున్న వర్షాలను దష్టిలో ఉంచుకొని అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం దామరమడుగు పెన్నా నది వరద ప్రవాహాన్ని ఆయన సిబ్బందితో కలసి సందర్శించారు.

ప్రజాశక్తి-దగదర్తి:మండలంలో విస్తారంగా వర్షం కురుస్తుండడం వలన మండలం లోని ముత్తరాసుపల్లి, ఎరుకొల్లు రెండు గ్రామాలకు వాగుల వరద నీరు పోటెత్తింది. ఆ రెండు వాగులను తహశీల్దార్ యనమల నాగరాజు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాల పట్ల మండల ప్రజలు అందరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అత్యవసర సమయంలో తప్పితే ప్రజలు ఎవరు బయటకి రావద్దని ఈ సందర్భంగా కోరారు. విస్తారం గా కురుస్తున్న వర్షాలతో పాడి రైతులు, అన్నదాతలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ప్రజలందరు దృఢమైన భవనాలలో ఉండాలని పెచ్చులూడిన శ్లాబ్ లు ఇతర గుడిసెలు లోతట్టు ఉండవద్దు అన్నారు. ప్రజలు సురక్షిత ప్రాంతాలలో ఉండాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో అధికారులకు, నాయకులకు సమాచారం

రాకపోకలకు అంతరాయం..

ప్రజాశక్తి-అనంతసాగరం:మండలంలో భారీ వర్షాలు కారణంగా ముత్తుకూరు వాగు వద్ద రాకపోకలకు అంతరాయం కలగడంతో ఆ ప్రాంతాన్ని ఎంపీడీఓ, ఎస్ఐ పరిశీలించారు. పోలీస్ సిబ్బందిని అందుబాటులో ఉంచి ఎవరూ ప్రవాహంలో దిగకుండా జాగ్రత్తలు చేపట్టారు. రేవూరు ఎస్సీ కాలనీ లో నిలిచి ఉన్న నీటిని కొమ్మలేరు వాగుకు మళ్లించారు. పంచాయతీ కార్యదర్శి రమణరావు, విఆర్ఓ విష్ణువర్ధన్ పర్యవేక్షించారు. జెసిబి ద్వారా జరుగుతున్న పనులను ఎంపీడీఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 24వ తేదీ వరకు భారీ వర్ష సూచన ఉన్నందున కలెక్టర్ ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని తెలియజేశారు. లోతట్టు ప్రాంతాలలోని నివాసాలలో నీరు చేరకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇబ్బందికరమైన పరిస్థితులు తలెత్తినప్పుడు తహశీల్దారు, ఎంపీడీఓ, స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు తప్పనిసరిగా తెలియచేసి నష్ట నివారణ చర్యలు చేపట్టుటకు సహకరించాలని కోరారు. స్థానిక ప్రజాప్రతినిధులు నాయకుల సహకారంతో అత్యవసర పరిస్థితులలో పునరావాసం ఏర్పాటు చేయడం కానీ, అనారోగ్య పరిస్థితుల్లో ఉన్నవారికి మందుల పంపిణీ, కాచి చల్లార్చిన నీటిని తాగే విధంగా అవగాహన కల్పించడం మొదలైన చర్యలు చేపట్టాలని అందరూ సచివాలయ సిబ్బందిని కోరారు. సోమశిల ప్రాజెక్టు నుండి నీటి విడుదల అధికంగా ఉన్నందున నదీ పరివాహక ప్రాంతంలోని ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సిబ్బందిని కోరారు.

గోదాంకు తాళాలు తెరిచిన అధికారులు...

ప్రజాశక్తి-ఉదయగిరి :స్థానిక హౌసింగ్ గోదాం తాళాలను పోలీస్, హౌసింగ్, రెవెన్యూ, పంచాయతీ అధికారులు తెదేపా నేతల సమక్షంలో బుధవారం తాళాలు తెరిచారు. ఈ సందర్భంగా వారు ఇక్కడ గతంలో హౌసింగ్ ఏఈగా పనిచేస్తున్న రామకృష్ణ సస్పెండ్ కావడంతో గోదాం తాళాలు ఇవ్వకపోవడంతో అధికారుల సమక్షంలో గోదాం తాళాలు తెరిచి పంచనామా నిర్వహించారు.

అనంతరం గోదాంలో ఉన్న స్టీల్, సిమెంట్, పలు వస్తువుల నిల్వలను పరిశీలించి రికార్డులో నమోదు చేసి ఇన్చార్జ్ అయి రహమత్ షరీఫ్ కు అందజేశారు. కార్యక్రమంలో డిఇ ఫిరహాన్,వి ఆర్ఓ మాలకొండయ్య, ఈఓ అండ్ పి ఆర్ డి కరిముల్లా మండల అధ్యక్షులు చింతనబోయిన బయన్న ఏ ఇ షరీఫ్ వర్క్ ఇన్స్పెక్టర్ హర్షవర్దన్ నాయకులు నరసింహులు, పెద్ద వెంకటయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

భారీగా వరద ప్రవాహం

ప్రజాశక్తి-సంగం: పెన్నా బ్యారేజీ వద్ద భారీగా వరద ప్రవాహం కొనసాగుతోంది. సోమశిల నుండి బ్యారేజీకి వరద ప్రవాహం అధికంగా చేరుతుంది.దాంతో బ్యారేజీ వద్ద 79 గేట్లు ద్వారా 62 వేల 800 క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేశారు. వరద నీటితో సంగం బ్యారేజీ కళకళలాడు తోంది.అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు పెన్నా తీర ప్రాంత గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

బొగ్గేరు పరిశీలన

ప్రజాశక్తి-మర్రిపాడు:మండల వ్యాప్తంగా మూడు రోజుల నుండి విస్తారంగా వర్షాలు పడుతున్నాయి. సన్నువారిపల్లి బొగ్గేరు, చుంచులూరు, పడమటి నాయుడుపల్లి వద్ద కేతామన్నేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో తహశీల్దార్ అనీల్ కుమార్ యాదవ్, ఎస్ఐ శ్రీనివాసరావు పరిశీలించారు. బొగ్గేరు ఉదతంగా ప్రహిస్తున్న సమయంలో వాహన దారులు,, ప్రయాణికులు ప్రవాహం తగ్గిన తర్వాత వెళ్లాలన్నారు.

కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి-ఉదయగిరి :కోటి సంతకాల సేకరణ పోస్టర్ లను నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి నియోజవర్గ నాయకులతో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బుధవారం మర్రిపాడు మండలం, బ్రాహ్మణపల్లి గ్రామంలో తమ నివాసం లో నియోజకవర్గం లోని నాయకులు కార్యకర్తలతో కలసి కోటి సంతకాల సేకరణ పోస్టర్ ని ఆవిష్కరణ చేసి అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు చేపట్టే ఈ కార్యక్రమాని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ ఆలీ అహ్మద్, కొండా రాజగోపాల్‌రెడ్డి, ఎనిమిది మండలాల నాయకులు పాల్గొన్నారు.

నిండుకుండలా నక్కల వాగు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట:మండల పరిధిలోని ఎఎస్‌పేట గ్రామపంచాయతీ నుంచి మజార గ్రామమైన చందులూరుపాడు మధ్యలో గల నక్కల వాగు బ్రిడ్జి దగ్గర రెండు రోజుల నుంచి కురిసిన వర్షం కార ణంగా వాగు నిండుకుండలా మారడం జరిగింది. ఇదేవిధంగా వర్షం కురిస్తే బుధవారం రాత్రికి బ్రిడ్జిపై నీరు చేరి, ఏఎస్పేట నుంచి నెల్లూరుకు వెళ్ళుటకు రాకపోకలకు సైతం తీవ్ర ఆటంకం ఏర్పడుతుంది. అంతేకాకుండా ఇక్కడ నక్కల వాగుపై నిర్మించినటువంటి బ్రిడ్జి, పూర్తిగా దెబ్బతిని అక్కడక్కడ గుంటలు ఏర్పడి నీరు కూడా నిలిచి ఉన్నాయి. ఈ బ్రిడ్జికి రెండు వైపులా అక్కడక్కడ కల్వర్టు సైతం లేకపోవడంతో, ఇటీవల కాలంలో జమ్మవరానికి సంబంధించిన వాటర్ ప్లాంట్ నిర్వహించే ఓ వ్యక్తి నేరుగా వాగులో పడిపోయి ప్రాణాపాయ స్థితి నుండి బయటపడడం జరిగింది. అదేవిధంగా మరో ఆటో డ్రైవరు కూలీలతో వెళు తున్న సమయంలో వాగులో పడిపోవడం కూడా జరిగింది. ఇలా ఇటీవల రెండు సంఘటనలు జరిగాయి. రానున్న కాలంలో ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా ముందుగానే ,వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకొని, కొత్తగా బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని మండల ప్రజలు, టిడిపి నాయకులు సైతం కోరుతున్నారు.

వర్షానికి కూలిన ఇల్లు

ప్రజాశక్తి-జలదంకి:వర్షాల వల్ల జలదంకి పంచాయతీలోని టెంకంవారిపాలెం గ్రామంలో బుధవారం ఇల్లు కూలిపోయింది. గ్రామానికి చెందిన గోపాలయ్య ఇల్లు ఒక పోర్షన్ నేలమట్టమయింది. 20 ఏళ్ల క్రితం ఆయన రెండు పోర్షన్ల ఇంటిని నిర్మించుకున్నాడు. బుధవారం కుటుంబ సభ్యులు అందరూ ఒక పోషన్లో చేరి మాట్లాడుకుంటున్న సమ యంలో పక్క పోర్షన్ హఠాత్తుగా కూలిపోయింది. ఈ హఠాత్పరిణామానికి వారంతా భయభ్రాంతులకు లోనయ్యారు. అయితే కూలిన పోర్షన్లోఎవరూ లేకపోవడంతో వారు ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందిన వెంటనే జలదంకి ఎస్ఐ లతీపున్నీసా హుటా హుటిన తన సిబ్బందితో వెళ్లి బాధితుల పరామర్శించి వారి నుండి విషయాలు సేకరించారు.

ఎడతెరిపిలేని వర్షం

ప్రజాశక్తి-జలదంకి: మండలంలో దీపావళి నుండి ఎడతెరిపిలేని వర్షం కురుస్తుంది. నైరుతి బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల మూడు రోజులుగా వర్షం పడుతుంది. జనక్రాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ అలుగులు చినక్రాక అన్నవరం వద్ద పొర్లుతున్నాయి. దీంతో వాగులు వంకలు పొలాలు నీటమునిగాయి.వర్షపు నీరు పొలాల గట్లు పొంగిపొర్లుతున్నాయి. వర్షాల వల్ల గట్టుపల్లి ఊళ్ళ వాగు ప్రవాహం వల్ల జలదంకి తిమ్మసముద్రం రోడ్డు మార్గంలో గోపన పాలెం వంతెన వద్ద రాకపోకలు స్తంభించాయి. దీంతో ప్రజలు ప్రయాణికులు చింతలపాలెం రామవరపాడు మీదుగా కావలికి చేరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో పశువులు గొర్రెలు మేకల కాపర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. పొలాల మొత్తం నీటిమయం కావడంతో మూగజీవాలను మేపేందుకు పచ్చిక లేక అవస్థలు పడుతున్నారు. ఎడతెరిపిలేని వర్షానికి చలిగాలులు తోడు కావడంతో ప్రజలు వణికిపోతున్నారు. వర్షానికి ఈదురుగాలులకు పలుచోట్ల చెట్ల కొమ్మలు విరిగిపడగా, మండల కేంద్రమైన జలదంకి పంచాయతీ పరిధిలోని టెంకం వారి పాలెం లో ఒక ఇల్లు కూలిపోయింది.

గూడూరు 7వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో
A.S.NO. 45 / 2023

తాటిపర్తి సరోజనమ్మ ...అప్పీలెంట్
వర్సెస్

R6: అంబటి రాజమ్మ భర్త సుధాకర్ రెడ్డి, డోర్ నెం.4-4-176, శ్రావణ టవర్స్, మీనాక్షి గ్రాండ్, నవాబ్‌పేట, నెల్లూరు టౌన్.
R7: అంబటి సుచిత్ర భర్త రవిచంద్ర, జెడ్.పి.హైస్కూల్ దగ్గర, కోవూరు (గ్రామం) (మండలం), యస్.పి.యస్.ఆర్. నెల్లూరు జిల్లా.
R8: అంబటి సునీత తండ్రి సుధాకర్‌రెడ్డి, డోర్ నెం.4-4-176, శ్రావణ టవర్స్, మీనాక్షి గ్రాండ్, నవాబ్‌పేట, నెల్లూరు టౌన్, యస్.పి.యస్.ఆర్. నెల్లూరు జిల్లా.

అప్పీలెంటు పై నెంబరు గల అప్పీలు మీ మీద దాఖలు చేసి యున్నారు. మీకు నోటీసు నిమిత్తం తేది 29.10.2025న వాయిదా వున్నది. ఉదయం 10:00గం॥లకు మీరు పై తేదీన పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెల్పుకోని యెడల పరోక్షమున అప్పీలు తీర్మానించబడునని తెలపడమైనది.

వాయిదా తేది 29.10.2025

ఇట్లు
పి.భాస్కరరావు
అప్పీలెంటు యొక్క న్యాయవాది
అడ్వకేట్, గూడూరు